నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు | 1

నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి

15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

నారద వర్తమాన సమాచారం కామారెడ్డి జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 15,

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే. సురేష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులకు అందిన పక్కా సమాచారం మేరకు పెంచికల్పేట్ మండలం లోని వివిధ గ్రామాల నుండి మహారాష్ట్ర కి పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారు అన్న సమాచారం మేరకు ఈ రోజు టాస్క్ ఫోర్స్ పోలీసులు పెంచికల్పేట్ పోలీస్ స్టేషన్ ఏరియా ఎల్లూరు గ్రామం లో తణిఖీలు చేపట్టారు ఎల్లూరు గ్రామం లోని ఎండి ముబాషీర్ తండ్రి మోసిన్ ఇంట్లో తనిఖీ చేపట్టగా అతని ఇంట్లో అక్రమంగా తరలించుటకు సిద్దంగా ఉన్న 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను పట్టుకొని పెంచికల్పేట్ పోలీస్ స్టేషన్ కు తరలించి ఒకరిపై కేసు నమోదు చేసినట్ల్లు టాస్క్ ఫోర్స్ సీఐ సిహెచ్. రాణా ప్రతాప్ తెలిపారు
ఈ టాస్కులో టాస్క్ ఫోర్స్ సీఐ సిహెచ్ .రాణా ప్రతాప్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది పీసీ మధు రమేష్ సంజీవ్ పాల్గొన్నారు.